క్లుప్తంగా

శిక్షణ సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మైనార్టీ సంక్షేమశాఖ అధికారి అహ్మద్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలంగాణ మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ షార్ట్ టర్మ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్, ఐటీ స్కిల్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి గల సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి షేక్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సంస్థల నిర్వాహకులు అక్టోబర్ 4లోగా, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

బ్రిడ్జి నిర్మాణం కోసం ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ నుంచి రాంసాగర్ వెళ్లే దారిలో ఉన్న వాగుపై బిడ్జి నిర్మించాలని మంగళవారం గ్రామస్తులు వాగులోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పొలాలకు వెళ్లాలంటే వాగు దాటివెళ్లాలని, అయితే వర్షాకాలంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అయినాపూర్ మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, నర్సింహులు, కనకయ్య, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్‌గా చింతమడక

సిద్దిపేటరూరల్: మండల పరిధిలోని రాఘవాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను గత 12వ, 13వ తేదీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని క్రీడా పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ చాంపియన్‌గా చింతమడక విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ వెంకటస్వామిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రైతు శ్రేయస్సే ధ్యేయం



రికార్డులను పరిశీలిస్తున్న నాగేశ్వర్‌రావు

ములుగు(గజ్వేల్): రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి ములుగు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు రైతులకు పారదర్శకంగా సేవలందిచాలన్నారు. అలాగే రైతులకు స్వల్ప వ్యవధిలో రుణాలను అందించాలని ఆదేశించారు. ఆయన వెంట సీనియర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రమేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

సైక్లింగ్‌లో విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులతో ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహిళా సైక్లింగ్ పోటీల్లో మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు పాల్గొని రాష్ట్ర స్థాయిలో సత్తాచాటారు. పాఠశాల నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కుచ్చుల రాగిణి 20కిలో మీటర్ల సైక్లింగ్ రేస్‌లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే బానంపల్లి వైష్ణవి 5వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మలత, పీడీ ప్రవీణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు వారిని మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్, ఎంపీడీవో కార్యాలయ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో వారం రోజుల క్రితం తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన వాహన తనిఖీల్లో 14మంది పట్టుబడ్డారు. వారిని మంగళవారం సిద్దిపేట కోర్టులో హాజరుపర్చగా విచారణ జరిపిన జడ్జి రూ.21వేల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

పండుగలా ‘ప్రజాపాలన’



కోహెడ(హుస్నాబాద్): జాతీయ పతాకానికి వందనం చేస్తున్న రవీందర్‌రెడ్డి తదితరులు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): బీజేపీ జిల్లా కార్యాలయంలో..



మిరుదొడ్డి(దుబ్బాక): భూంపల్లిలో..

ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అన్ని మండలాలు, గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొని త్రివర్ణ పతాకానికి వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. వేడుకలు ఘనంగా నిర్వహించారు.



సిద్దిపేటకమాన్: సీపీ కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ మల్లారెడ్డితో అధికారులు, సిబ్బంది



నంగునూరు(సిద్దిపేట):నంగునూరులో..



చేర్యాల(సిద్దిపేట): జెండా ఆవిష్కరిస్తున్న స్వరూపరాణి



బెజ్జంకి(సిద్దిపేట): క్రాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..

అబద్ధాల హామీలతో గద్దెనెక్కిన సీఎం

● బీఆర్ఎస్ రాష్ట్ర నేత కమలాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): అబద్ధాల హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు రుణమాఫీ కాని రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మిరుదొడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపడతామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో చేయకుండా రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. పంట రుణమాఫీ కాని రైతులు ఆందోళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట



మాట్లాడుతున్న కమలాకర్‌రెడ్డి

అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యానారాయణ, మాజీ కో ఆప్షన్ మెంబర్ అహ్మద్, మాజీ సర్పంచ్ బాల్‌నర్సింహులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు సూకూరి లింగం, ఐలయ్య, మల్లయ్య, భూమయ్య, కుమార్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆత్మీయ సమ్మేళనం

గజ్వేల్‌రూరల్: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతులు, ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానాలు చేయనున్నట్లు చెప్పారు. ప్రజ్ఞాగార్డెన్‌లో గురువారం జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని, ఉపాధ్యాయులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామచంద్రం, నాగరాజు, సత్తయ్య, నర్సయ్య, రాములు, వెంకట్, శ్రీధర్, మధు, చంద్రయ్య, ఎల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ అభ్యున్నతికి ప్రధాని మోదీ కృషి

● బీజేపీ జిల్లా నేత శ్రీనివాస్



మిరుదొడ్డి(దుబ్బాక): పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక)/హుస్నాబాద్/సిద్దిపేటరూరల్: దేశ అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ అన్నారు. మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేదలకు పళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా బాధ్యతలను స్వీకరించిన మోదీ అనతి కాలంలోనే అన్ని రంగాల్లో దేశ ప్రగతిని సాధించిందన్నారు. కార్యక్రమంలో రోశయ్య, మల్లేశం, రవి, సురేష్, యాదగిరి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో తిరుమల, శంకర్ బాబు, స్వరూప, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేటరూరల్ నారాయణరావుపేట మండల కేంద్రంలో పార్టీ అధక్షుడు బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రమేశ్‌గౌడ్‌తో కలిసి కేక్ కట్‌చేశారు. బాబు, రవి, స్వామి, సుధాకర్, రామ్‌లక్ష్మణ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆ కలశం రూ.30వేలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కలశం రూ.30వేలు పలికింది. జిల్లా కేంద్రంలోని హరిహర రెసిడెన్షిల్ కాలనీలో నెలకొల్పిన వినాయక మండపంలో గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కలశాన్ని కాలనీకి చెందిన పూస సాయిగణేష్ వైష్ణవి దంపతులు దక్కించుకున్నారు. అయితే వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా లడ్డూను వేలం వేయడం చూస్తుంటాం, కాని కలశం వేలం వేయడాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అర్చన



మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా అర్చన ప్రియదర్శిని మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ భారతీదేవి బదిలీపై బచ్చన్న పేటకు వెళ్లారు. మానకొండూరులో విధులు నిర్వహించిన అర్చన బదిలీపై మిరుదొడ్డి మోడల్ స్కూల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కృషి చేస్తానన్నారు.

కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): జిల్లాలో కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి, నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ కార్మికులకు మూడు నుంచి ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని, ప్రైవేట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నర్సింహులు, యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల సాయం



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఇన్నారెడ్డి

గజ్వేల్‌రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులకు ప్రజ్ఞాపూర్‌కు చెందిన సెయింట్ మేరీస్ విద్యానికేతన్ విద్యార్థులు అండగా నిలిచారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రూ.2లక్షల నగదుతోపాటు 46క్వింటాళ్ల బియ్యం, 102 బ్యాగుల బట్టలు, 10బ్యాగుల నిత్యావసర సరుకులను సేకరించారు. వాటిని డీసీఎం వాహనం ద్వారా మంగళవారం ఖమ్మం తరలించారు. పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ థబూమస్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ విజయపాల్‌రెడ్డి, కాట రాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆలయ అభివృద్ధికి రూ.5.50లక్షల విరాళం**

హుస్నాబాద్: కాశీ మరకత లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే బొప్పరాజు లక్ష్మీకాంతారావు కుమారుడు రాజేశ్వర్ రావు రూ.5.50లక్షలు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అయిలేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ నిధులతో ఆలయ ధ్వజస్తంభం ఆవరణలో షెడ్డు, భక్తులు సేద తీరేందుకు గదిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత, వైస్ చైర్ పర్సన్ అనిత, కౌన్సిలర్ వల్లపు రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **గీత కార్మికులకు రక్షణ కవచాలు**

హుస్నాబాద్‌రూరల్: ప్రభుత్వం గీత కార్మికుల రక్షణకు కాటమయ్య రక్షణ కవచాలను అందిస్తోందని గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మార్క అనిల్‌గౌడ్ అన్నారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయ అవరణలో గీత కార్మికులతో కలిసి మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో ఇప్పటి వరకు 3వేల మందికి ప్రభుత్వం సేఫ్టీ మోకులను అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాములు, వరప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

◆ **దురుద్దేశంతోనే రాజీవ్ గాంధీ విగ్రహం**

గజ్వేల్‌రూరల్: తెలంగాణ తల్లికోసం కేటాయించిన స్థానంలో రాజకీయ దురుద్దేశంతోనే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ఖండిస్తున్నామని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు అహ్మదీపూర్‌లో మంగళవారం తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకంచేసి పూలమాలలు వేశారు. అదే విధంగా జాతీయ సమైఖ్యతా దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

◆ **20, 21న ఎస్‌జీఎఫ్ జట్ల ఎంపిక**

వర్గల్(గజ్వేల్): స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మండల జట్ల కోసం 20, 21న వర్గల్ నవోదయ స్టేడియంలో ఎంపిక శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల విద్యాధికారి కంచర్ల సునీత తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాల కోసం బాలికలకు 20న, బాలురకు 21న ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. వివరాల కోసం వర్గల్ జెడ్పీహైస్కూల్ పీడీ లక్ష్మీనారాయణ (9963732410)ను సంప్రదించాలని సూచించారు.

◆ **పాఠశాలలో వాటర్‌ఫిల్టర్ ప్రారంభం**

గజ్వేల్: గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ముందుకొచ్చి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకుడు సీహెచ్.రాజును ప్రతాప్‌రెడ్డి అభినందించారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

గజ్వేల్‌రూరల్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసి ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని ఆర్టీసీ జీపీపీ డిపో కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లోగల జీపీపీ(గజ్వేల్-ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో వద్ద మంగళవారం డ్రైవర్లు, కండక్టర్లు నూతన జేఏసీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డిపో జేఏసీ చైర్మన్‌గా నర్సింహులు, వైస్‌చైర్మన్‌గా శంకర్, కన్వీనర్‌గా రాజయ్య, కో-కన్వీనర్‌గా పద్మ, ప్రచార కార్యదర్శిగా నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా బీఆర్‌రెడ్డి, కోశాధికారిగా నరేందర్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం జేఏసీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను రద్దుచేసి వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల సమస్యల సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎన్నికైన నూతన జేఏసీ

చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10నెలలు గడుస్తున్నా తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మికులు డీవీరెడ్డి, మహేష్, సిద్దిరాములు, రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, రాణి, పద్మ, కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో వసతులు కల్పించండి

● బీజేపీ నేతలు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో మౌలిక వసతులు కల్పించాలని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. గత 15న ‘సాక్షి’ దిన పత్రికలో ‘భవనం నిర్మించారు… విద్యుత్ కనెక్షన్ మరిచారు’ శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ క్రమంలో మంగళవారం మనోహర్‌యాదవ్‌తో పాటు బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ప్రారంభమై 15ఏళ్లు గడుస్తున్నా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదన్నారు. ఆవరణలో ఉన్న టాయిలెట్లు పందికొక్కులకు ఆవాసంగా మారాయని, దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కేంద్రంలో సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



మూత్రశాలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

‘స్వచ్ఛత హీ సేవ’లో భాగస్వాములు కండి



మిరుదొడ్డి(దుబ్బాక): ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మిరుదొడ్డి(దుబ్బాక): హుస్నాబాద్/చిన్నకోడూరు(సిద్దిపేట): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘స్వచ్ఛత హీ సేవా’ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ గంగుల గణేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మిరుదొడ్డిలోని బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. స్వచ్ఛతలో భాగస్వాములమవుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 2వరకు నిర్వహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం డాకయ్య, పంచాయతీ కార్యదర్శి పహీం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రాజలింగం, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు సుభాష్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు సండెసరం అర్జున్‌రావు, రాము, వెలుగు సిబ్బంది వైకుంఠం, నక్క లక్ష్మి, చంద్రముఖి, సుమలత, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు రత్నకళ, గంగమణి, జయ, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి పౌరుడు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత కోరారు. పరిశుభ్రత కోసం ప్రతి వారం రెండు గంటల పాటు శ్రమదానం చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు నళినిదేవి, స్వర్ణలత, శ్రీనివాస్, కల్పన, హరీశ్, శంకర్ రెడ్డి, అయూబ్, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా చిన్నకోడూరు, రాముని పట్ల, అనంతసాగర్ గ్రామాల్లో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పల్లె ప్రకృతి వనాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, ఎంపీఓ సోమిరెడ్డి, ఏపీఓ స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అమరులకు గ్రామస్తుల ఘన నివాళి



అమర వీరులకు నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారికి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గ్రామస్తులు అమరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అమర వీరులకు గ్రామంలోని స్తూపం, తూటాల మర్రి వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బైరాన్‌పల్లితో కూటిగల్ గ్రామంలో అనేక మంది పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను కోల్పోయామన్నారు. బైరాన్‌పల్లితోపాటు తమ గ్రామాని గుర్తించి పోరాటంలో పాల్గొన్న వీరులకు పెన్షన్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

100 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు

కొండపాక(గజ్వేల్): ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు క్రీడలపై ఆకర్షితులయ్యేలా చూడాలని మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి కోరారు. మండల పరిధిలోని మంగోల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 100మంది విద్యార్థులకు తన సొంత నిధులతో క్రీడా దుస్తులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చొరవ చూపిందన్నారు. పాఠశాలలో క్రీడల నిర్వహణకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కిరణ్‌కుమార్‌చారి

ఘనంగా విశ్వకర్మ ఆరాధన మహోత్సవాలు



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పూజల్లో విశ్వకర్మలు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట)/హుస్నాబాద్/గజ్వేల్‌రూరల్/కొండపాక(గజ్వేల్)/మద్దూరు(హుస్నాబాద్)/నంగునూరు(సిద్దిపేట): జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోను మంగళవారం విశ్వకర్మ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రశాంత్‌నగర్‌లో యాదగిరిచారి, శ్రీనివాస్ చారి, నర్సింహాచారి, నాగరాజుచారి, బాలయ్య చారి తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో సదానందం, శ్రీనివాస్, రామ్మోహన్, రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు. గజ్వేల్ రూరల్‌లో బీఎంఎస్ నాయకులు శ్రీనివాస్, కనకయ్య, నజీర్, దేవేందర్, శివకుమార్ పాల్గొన్నారు. కొండపాకలో నర్సింహ్మచారి, లక్ష్మణ్‌చారి, వెంకటేశం, లక్ష్మీనర్సయ్య, ఆంజనేయులు, రమేష్, కొండయ్య, శ్రీరంగం, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. మద్దూరులో భాస్కర్, కృష్ణమూర్తి, సుధాకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. నంగునూరులో బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.